**RAJIV GANDHI UNIVERSITY OF KNOWLEDGE TECHOLOGIES**
**BASAR, NIRMAL, TELANGANA-504107**

---

**DEPARTMENT OF CHEMISTRY**

## OUTREACH PROGRAMME-IV (23.02.2017)@Navipet, Nizamabad

Department of Chemistry, RGUKT Basar, has successfully conducted its fourth "OUTREACH PROGRAMME" at Telangana State Model School, Navipet (23-02-2017). ZPHS (Boys) and Scholar's Private school also participated in the programme. The motivation behind this programme is to inspire and educate the students towards the innovation in science and technology as per the directions of hon'ble Vice-Chancellor, Prof. S. Satyanarayana.

Most of the faculty members of Department of Chemistry led by Dr.Ravi Varala, HoD Chemistry and Coordinator-R&D Cell, Sci. & Hum., have actively involved in this event in designing, setting up and demonstrating several equipments and glassware related to acids-bases, flame tests for identification of certain metal ions, hydrogen gas evolution demo, blue bottle experiment, preparation of soap, etc. More than 400 students actively participated.

**The participated staff**:

Dr. Ravi Varala, Prof. S. Srihari, Prof. B. Chandramouli, Dr. K. Pavani, Dr.G. Shobha, Dr. S. Sushma, Dr. B. Srinivas, Dr. J. Kashanna, Dr. S. Vittal, Mr. T. Madhusudhan Redddy, Mr. G. Prashanth Rao, Mr. P. Ramachandram, Mr. R. Srinivas, Mr. Sridhar Reddy, Mr. R. Shrikanth, Ms. Spandana, Ms. Shwetha, Mrs. Sumalatha, K. Bhumanna, B. Sandeep, P. Srinivas and S. Venkatesh.

# రసాయన శాస్త్రంపై అవగాహన సదస్సు

**బాసర:** నిజామాబాద్ జిల్లా నవిపేట ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం బాసర ఆర్జీయూకేటీ ఆధ్వర్యంలో రసాయన శాస్త్రంపై అవగాహన సదస్సు జరిగింది. ఔట్‌రిచ్ కార్యక్రమంలో భాగంగా రసాయన శాస్త్ర విభాగం వారు ఈ కార్యక్రమం చేపట్టారు. 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులకు రసాయన శాస్త్రంపై అవగాహన కల్పించారు. శాస్త్రంలోని ప్రాథమిక అంశాలు, ప్రయోగాలు వాటిలో వాడే పరికరాల గురించి రసాయన శాస్త్ర విభాగాధిపతి రవి వరాల సవివరంగా వివరించారు. మానవజీవితంలో రసాయన శాస్త్ర ప్రాముఖ్యత గురించి వారికి తెలియజేశారు.

ఆంధ్రజ్యోతి Fri, 24 February 2017
epaper.andhrajyothy.com//c/17084079

# ట్రిపుల్ ఐటీ ఆధ్వర్యంలో సైన్స్‌పై అవగాహనా

**నవతెలంగాణ - బాసర**

ఆర్జీయూకేటీ బాసర ట్రిపుల్‌ఐటీ కళాశాల రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలం ఆదర్శ పాఠశాల విద్యార్థులకు సైన్స్‌పై గురువారం అవగాహనా సదస్సు నిర్వహించారు. 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులు ఈ సదస్సుకు హాజరయ్యారు. రసాయనశాస్త్రంలోని ప్రాథమిక అంశాలు, ప్రయోగాశాలలో వాడే పరికరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా రసాయనశాస్త్రంలో మానవ జీవితంలో ఒక భాగమని, దీనివల్ల కలిగే ప్రయోజనాలను ఆచార్యులు విద్యార్థులకు వివరించాలని సూచించారు. టిపుల్‌ఐటీ వైస్ ఛాన్సిలర్ సత్యనారాయణ ప్రోత్సాహంతో బయటి విద్యార్థులకు రసాయన శాస్త్రంపై వివరిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో రసాయనశాస్త్ర విభాగం అధ్యక్షులు డాక్టర్ రవి వరాల, సహా ఆచార్యులు, ల్యాబ్ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

నవతెలంగాణ Fri, 24 February 2017
epaper.navatelangana.com//c/17084462

## ఔట్‌రీచ్ కార్యక్రమం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

బాసర : బాసర ట్రిపుల్‌ఐటీ కళాశాలలోని రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం నిజామాబాద్ జిల్లా నవీపేటలోని ఆదర్శ పాఠశాలలో ఔట్‌రీచ్ కార్యక్రమం నిర్వహించారు. ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు రసాయన శాస్త్రంపై అవగాహన కల్పించారు. పరికరాల గురించి విద్యార్థులకు అధ్యాపకులు వివరించారు. కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగం అధ్యక్షుడు డాక్టర్ రవి వరాల, ల్యాబ్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలతో

- ఎంపీ నగేశ్
- త్వరితగతిన క్రీడా కోర్టులను సిద్ధం చేయాలని ఆదేశం

బజార్‌హత్నూర్ : క్రీడలతోనే నూతనోత్తేజం కలుగుతుందని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్ అన్నారు. తన స్వగ్రామం జాతర్లలో ఈ నెల 25న మహాశివరాత్రిని పురస్కరించుకొని నవజ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే కబడ్డీ, వాలీబాల్, షటిల్ క్రీడలకోసం ఏర్పాటు చేస్తున్న మైదానాన్ని ఆయన గురువారం పరిశీలించారు. జిల్లా నలుమూలల

నిర్మల్
Fri, 24 February 2017
epaper.namasthetelangaana.com//c/17083864

లి

విడు
సమ
ద్కర్
్యదర్శి
అధ్య
మేశ్,

## రసాయనశాస్త్రంపై విద్యార్థులకు అవగాహన

బాసర : ట్రిపుల్‌ఐటీ రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా నవీపేట్‌లో రసాయనిక శాస్త్రం గురువారం అవగాహన సదస్సు నిర్వహించినట్లు పీఆర్వో మధుసూధన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆవుట్ రీచ్ కార్యక్రమంలో భాగంగా నవీపేట్‌లోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రవివారల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి SAKSHI TELUGU DAILY
Fri, 24 February 2017
epaper.sakshi.com//c/17084211



ప్రయోగాల తీరును బాలికలకు వివరిస్తున్న ఆచార్యులు

# సైన్స్ ప్రయోగాలపై అవగాహన

**నవీపేట గ్రామీణం, న్యూస్‌టుడే**: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గురువారం సైన్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. బాసర ట్రిపుల్ ఐటీ ఉపకులపతి ఆచార్య సత్యనారాయణ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు రసాయన విభాగం అధిపతి రవి వరాల చెప్పారు. రసాయన పరికరాల పరిచయంతో పాటు పలు ప్రయోగాల తీరును పాఠశాల విద్యార్థులకు ఆచార్యులు వివరించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు శ్రీహరి, చంద్రమౌళి, పావని, శ్రీనివాస్, శోభ, ఎంఈవో సచ్చిదానందం పాల్గొన్నారు.

**Ref: Eenadu, Nizamabad on 24.02.2017**